తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
31 జూలై 2026

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య లక్ష్యం

- **విదేశీ పర్యటనకు ఆగస్టు 7 వరకు జిల్లా స్థాయిలో నామినేషన్ ప్రక్రియ**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల నడిగడ్డ, జులై 30(జనంసాక్షి);** తెలంగాణలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ను చేపట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

గురువారం హైదరాబాదులోని ఎంసిహెచ్‌ఆర్డి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ ఏడాది ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యావ్యవస్థ అధ్యయనానికి వెళ్లి వచ్చిన బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ జిల్లాల అధికారులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొనగా జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి మైఖేల్,ఉపాధ్యాయులు అగస్టీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండో విడత విద్యావ్యవస్థ అధ్యయనానికి సింగపూర్, వియత్నం, చైనా, జపాన్, ఫిన్లాండ్ దేశాలకు మరో బృందాన్ని పంపనున్నట్లు తెలిపారు. మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని సమాజంలో సమూల మార్పులు తీసుకురావడానికి విద్య దోహదపడుతుందన్నట్లు చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాబోయే ఐదేళ్లలో విద్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఒక విజన్‌తో ముందుకెళ్లాలన్నారు. విద్య, నైపుణ్య అభివృద్ధితోనే యువత భవిష్యత్తు బంగారు మయం అవుతుందన్నారు. అందుకే ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా పాఠశాలలను ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటరాక్షన్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన విడుదల చేశారు.





అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం- ఫేజ్-II కింద జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫేజ్-Iలో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 24,2026 వరకు తెలంగాణకు చెందిన ఉపాధ్యాయులతో పాటు తాను కూడా ఫిన్లాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ విద్యా అధ్యయన పర్యటనలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడి ప్రపంచ స్థాయి విద్యా విధానాలు, విద్యార్థి కేంద్రిత బోధన, పాఠశాల నిర్వహణలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు. ఆ అనుభవాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఎంతో దోహదపడతాయని తెలిపారు.అదే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ఫేజ్-IIలో భాగంగా ఫిన్లాండ్,సింగపూర్, జపాన్, వియత్నాం, చైనా దేశాలకు రాష్ట్రవ్యాప్తంగా 190 మంది ఉత్తమ ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులను పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను నామినేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. వీరిలో ప్రిన్సిపల్, జీహెచ్ఎం కేడర్ నుంచి ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్, పీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు, ఎస్‌జీటీ,టీజీటీ లేదా సమాన కేడర్ నుంచి ఇద్దరు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇద్దరు పురుషులు, నలుగురు మహిళలు ఉండేలా ఎంపిక చేపట్టడంతో పాటు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ఒక అధికారి సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారినే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఎంపికకు అర్హులైన అభ్యర్థులు 2026 ఆగస్టు 1 నాటికి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, కనీసం 10 సంవత్సరాల సేవా అనుభవం ఉండాలని, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలో 100 మందికి తగ్గకుండా విద్యార్థులు ఉండాలని, ఎలాంటి శాఖాపరమైన విచారణలు, చార్జ్‌షీట్లు లేదా క్రిమినల్ కేసులు ఉండకూడదని, విదేశీ పర్యటనకు అనుకూలమైన ఆరోగ్య పరిస్థితి కలిగి ఉండాలని తెలిపారు. ఎంపికలో గత మూడు సంవత్సరాల పనితీరును సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, పాఠశాల నమోదు పెంపు, డ్రాప్‌అవుట్‌ల తగ్గింపు, వినూత్న బోధనా విధానాలు, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, పాఠశాల అభివృద్ధిలో చేసిన సేవలు, కమ్యూనిటీ భాగస్వామ్యం, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్‌గా సేవలు, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు, పరిశోధన, ఈ-కంటెంట్ రూపకల్పన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అంతర్జాతీయ విద్యా విధానాలపై అవగాహన వంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారినే ఎంపిక చేస్తామని తెలిపారు. అభ్యర్థులందరి అర్హతలను పూర్తి పత్రాధారాలతో జిల్లా స్థాయిలో ధృవీకరించి, ఆగస్టు 7, 2026లోపు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని, అనంతరం రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ తుది ఎంపిక చేపడుతుందని తెలిపారు. విదేశీ విద్యా అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసి విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ఎంపికయ్యే ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## నేటితో ముగియనున్న ఈ కేవైసీ

- **లాస్ట్ ఛాన్స్ చేయకపోతే కార్డు కట్..**
- **గ్రామాలలో అవగాహన లేక అవస్థలు పడుతున్న ప్రజలు**
- **పట్టించుకోనని రేషన్ డీలర్లు**

**మల్దకల్, జులై 30(జనంసాక్షి):** తెలంగాణలో రేషన్ కార్డు ఉన్నవారికి ఈకేవైసీ పూర్తి చేయడానికి కేవలం ఒకరోజు మాత్రమే సమయం మిగిలి ఉంది. రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.లేకపోతే కార్డు ఇనాక్టివ్ అయిపోవడం వల్ల రేషన్ సరుకులు తీసుకోలేరు.ఇ-కేవైసీ ధృవీకరణను పూర్తి చేయడానికి ఈ నెల 31వ తేదీ వరకు రేవంత్ సర్కార్ గడువు ఇచ్చింది.అంటే కేవలం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉన్నాయి.కేవైసీ పూర్తి చేసేందుకు మీరు మీ సొంత ఊరికి తిరిగి వెళ్లాల్సిన అవసరం లేదు. బయోమెట్రిక్ లేదా ఐరిస్ స్కానింగ్ కోసం మీ ఒరిజినల్ ఆధార్ కార్డుతో సమీపంలోని ఏదైనా రేషన్ షాపుకు లేదా మీసేవా కేంద్రానికి వెళితే సరిపోతుంది.ఈ ప్రక్రియ కోసం ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు.ఉచితంగా కంప్లీట్ చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీ లబ్దిదారుడు ఈ ప్రాసెస్ పూర్తి చేయాలి.8 ఏళ్లుపైబడిన ప్రతీఒక్కరూ తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేయాలి.జులై 31లోగా పూర్తి చేయకపోతే రేషన్ సరుకులు నిలిచిపోతాయి. తెలంగాణ ప్రభుత్వం త్వరలో పంపిణీ చేయనున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డు కూడా అందదు. ఈనెల 28 నాటికి మల్దకల్ మండలంలో స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు8893 ఉన్నాయి.31722 మంది బెనిఫిషర్స్,17949 మంది ఈకేవైసీ పూర్తి చేసుకున్నారు.56.58 పర్సంటేజ్ ఉన్నది.మొత్తం ఈ కేవైసీ కంప్లీట్ బెనిఫిషర్స్ 45173 మంది.71 23 ఓరల్ పర్సెంటేజ్ ఉన్నట్లు అధికారులు లెక్కల ద్వారా తెలుస్తుంది.ఇంకా 29.1 శాతం మందిఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు మొత్తం 8741 ఉన్నాయి.మొత్తం బెనిఫిషర్స్31699,ఈ కేవైసి కంప్లైంట్ చేసిన వారు 27224 మంది, 85.88 శాతం పర్సంటేజ్ ఉన్నది.గ్రామాలలో అవగాహన లేకపోవడం వల్ల కార్డుదారులు ఈ కేవైసీ చేయకపోవడంతో కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న రేషన్ కార్డుతో పాటు బియ్యం రద్దుఅవకాశాలు ఉన్నాయి.వచ్చే నెలనుండి రాష్ట్రం ముఖ్యమంత్రి రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.వచ్చే నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల సంబంధించిన రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లకు పంపిణీ చేస్తుంది.ప్రతి లబ్ధిదారుడు ఈపాస్ మిషన్లు మూడుసార్లు వేలిముద్రలు వేయాల్సి ఉంది.రేషన్ డీలర్లు కూడా ఈ కేవైసీ పై శ్రద్ధ వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నీటి ప్రవాహం వైపు వెళ్లొద్దు... మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



**పాపన్నపేట, జూలై 30 (జనంసాక్షి):** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా నీటి ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు ప్రజలు దూరంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. గురువారం వనదుర్గా జలాశయం ఆనకట్టను పరిశీలించారు. పరిసర ప్రాంతాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల భద్రతకు ముందస్తు చర్యలకై ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు,పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికీ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్పీ వెంట పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

- **కలెక్టరేట్‌లో 24 గంటల ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
- **కంట్రోల్ రూమ్ నెంబర్ 08455-276155**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 30(జనంసాక్షి):** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల పాటు పనిచేసే ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజల నుండి అందే అత్యవసర ఫిర్యాదులు, సమాచారం, నష్టం వివరాలను వెంటనే స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు



చేరవేసి తక్షణచర్యలు తీసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మిగతా 11లో..

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక బందోబస్తు

- **వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
- **ప్రమాద స్థలాల వద్ద సూచిక బోర్డులు ఏర్పారు చేయాలి**
- **అత్యవసర సమయంలో డైల్ 100 సంప్రదించండి**
- **అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి**

**సంగారెడ్డి, బ్యూరో జూలై 30(జనంసాక్షి):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి సూచించారు.

మిగతా 9లో..

## నలుగురు ముఖ్యమంత్రుల సహకారంతో సంగారెడ్డి రాజీవ్ పార్క్ అభివృద్ధి

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- రాజీవ్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలన



**సంగారెడ్డి, జూలై 30 (జనంసాక్షి):** సంగారెడ్డి రాజీవ్ పార్క్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంజూరు చేస్తే సీఎం రోశయ్య శంకుస్థాపన చేశారు. కిరణ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు.తిరిగి మరలా సుందరీ కరణ తర్వాత త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు అని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు గురువారం సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కును సందర్శించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి రాజీవ్ పార్క్ ఏర్పాటు, అభివృద్ధిలో నలుగురు ముఖ్యమంత్రుల సహకారం ఉందని అన్నారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.
పార్క్ మొత్తం కలియ తిరుగుతూ జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో నూతనం గా ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను స్వయంగా పరిశీలిం చారు. ఫౌంటెన్ పునరుద్ధన పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి రాజీవ్ పార్క్ కు అనుమతులు మంజూరు చేశా రన్నారు. అనంతరం సీఎం రోశ య్య శంకుస్థాపన చేయగా, సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి ప్రారంభించా రన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలం లో రాజీవ్ పార్క్ పూర్తిగా చెడిపోయి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంద ని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టీకే.శ్రీదేవి సహకారంతో మరో రూ.3 కోట్ల నిధుల తో రాజీవ్ పార్క్ ను మొదటి దశగా అభివృద్ధి చేశామని, మరో రూ. 6 కోట్ల రూపాయల నిధులతో అభి వృద్ధి చేయనున్నామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాజీవ్ పార్క్ ను తిరిగి ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శితో పాజి అనంత్ కిషన్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, శ్రీహరి, కౌన్సిలర్ లు మహేష్, నవాజ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రాజ్‌పేట్-వాడి రహదారి దుస్థితి.. వర్షాలకు బురదమయం





**హవేలీ ఘనపూర్ మండలం, జూలై 30 (జనం సాక్షి):** హవేలీ ఘనపూర్ మండలం రాజ్‌పేట్ గ్రామం నుంచి వాడి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో గ్రామస్తులు, విద్యార్థులు, రైతులు, వాహన దారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రహదారిపై భారీగా బురద పేరుకు పోవడంతో ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు సైతం ఈ మార్గంలో ప్రయాణించడానికి ఇబ్బందులు ఎదు ర్కొంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రహ దారికి మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు అనుకూలంగా మార్చాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను వారు కోరుతున్నారు. "అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజపేట్-వాడి రహదారిపై వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలి" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జహీరాబాద్ పట్టణ బిఎల్ఏ (సర్) సమీక్ష సమావేశం

- పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డా.ఏ.చంద్రశేఖర్
- జహీరాబాద్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌస్



**కోహీర్, జూలై30 (జనంసాక్షి):** జహీరాబాద్ ఎంపీ క్యాంపు కార్యాల యంలో జహీరాబాద్ పట్టణ బూత్ లెవెల్ ఏజెంట్లతో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్) కార్యక్రమంపై సమీక్షా సమావేశం మాజీ మంత్రి వర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డా.ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సర్ కార్యక్రమం పురోగతి, ఓటరు నమోదు ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల భర్తీ, ప్రతి అర్హు లైన ఓటరును నమోదు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై సవివరంగా సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా డా.ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ...**

"ప్రజాస్వామ్యానికి ఓటరే పునాది. ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం మనందరి బాధ్యత. ప్రతి ఇంటికి చేరుకుని సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి. ఒక్క అర్హుడూ నమోదు కాకుండా మిగిలిపోకుండా పార్టీ నాయకులు, కోఆర్డినేటర్లు, బిఎల్ఏలు, కార్య కర్తలు సమన్వయంతో పనిచేయాలి అని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, సర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో జహీరాబాద్ నియోజకవర్గంలో సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో తీర్మా నించారు.
ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి ,జహీరాబాద్ మునిసిపల్ చైర్మెన్ మహమ్మద్ యూనుస్ ,మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు, సువర్ణ-మల్లన్న పాటిల్, పవన్ రాథోడ్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు, బిఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ వారి ప్రజలకు అత్యవసర హెచ్చరిక




**చేర్యాల, జూలై 30(జనంసాక్షి):** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది. అత్యవసరం అయితే తప్ప లేకపోతే ఇళ్ల నుంచి బయటకు రావద్దు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు, వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతా లకు వెళ్లేందుకు ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రయత్నించవద్దు.నీటి లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండండి.
ముఖ్యంగా పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దు. వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసు లేదా సంబంధిత అత్యవసర సేవలకు చేర్యాల సర్కిల్ సీఐ ఫోన్ 87126 67355, చేర్యాల ఎస్సై ఫోన్ 87126 67356,చేర్యాల పోలీస్ స్టేషన్ నెంబర్ 87126 67473, కొమురవెల్లి ఎస్సై : 87126 67358, మద్దూర్ ఎస్సై 87126 67357 సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ ఆవిష్కరణ



**చేర్యాల, జూలై 30(జనంసాక్షి):** చేర్యాల పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ ఆవిష్కరణ చేసి విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు సోగాల మనోజ్ కుమార్ మాట్లా డుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ సుమారు రూ. 15000 వేలకోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు ఎంతో కీలకమైనవి. ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కింద సుమారు రూ. 15,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అయోమ యంలో పడింది.అని అన్నారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ఈ పథకం భవిష్యత్తుపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.
పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆధారంగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. నిధుల విడుదలలో జాప్యం కొనసాగితే పథకం భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది విద్యార్థుల బిక్ష కాదు - హక్కు, రాజ్యాంగం కల్పించిన విద్య హక్కును అందరికీ అందుబాటులోకి తీసుకు రావడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు అమలులోకి వచ్చాయి. ఇవి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు కాదు, నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసాన్ని కొనసాగించే హక్కుకు సంబంధించిన సంక్షేమ పథకాలు. కాబట్టి వీటి అమలులో ఆలస్యం చేయడం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది అన్నారు.కోర్టు మెట్లు ఎక్కుతున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు,సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఆందోళన - అడ్మిషన్లపై అనిశ్చితి తొలగిపోవా లంటే వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వద్దకొండ సంజీవులు, బీజేవైఎం నాయకులు, కేథోజి సాయికుమార్, మనిష్,అనిల్,వినయ్,ఎల్లం,శివ కుమార్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దత్తు ఇచ్చినందుకు చెప్పుతో కొట్టుకున్న ఎంఐఎం కౌన్సిలర్ భర్త..

- తమ వార్డులో పనులు చేయడం లేదంటూ ఆగ్రహం



**జహీరాబాద్, జూలై 30(జనంసాక్షి):** పురపాలక చైర్మెన్‌కు మద్దత్తు ఇచ్చి తప్పుచేశామని, అందుకే చెప్పుతో కొట్టుకుంటున్నానని మున్సిపల్ కార్యాలయం ముందు ఎంఐఎం కౌన్సిలర్ భర్త మీడియా ముందు చెప్పుతో కొట్టుకున్నారు. మా మద్దతుతో పీఠం ఎక్కి.. మా వార్డులకే ద్రోహం చేస్తారా? అంటూ కాంగ్రెస్ చైర్మన్ పై నిప్పులు చెరిగిన ఎంఐఎం నేత.
ఆరు నెలలుగా వార్డుల్లో ఆగిపోయిన అభివృద్ధి పనులు.. పట్టించుకోని చైర్మన్, కమిషనర్.మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ మీటింగ్ జరుగుతుండగా తీవ్ర నిరసన.ఎంఐఎం నుంచి గెలిచి కాంగ్రెస్ కు మద్దతు తెలిపినందుకు ప్రాయశ్చిత్తంగానే ఈ శిక్ష అంటూ ఆవేదన వ్యక్తం చేసారు.
జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ల నియంతృత్వ, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మున్సిపల్ కార్యాలయం ఎదుట కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో ఒక కౌన్సిలర్ భర్త తనను తాను చెప్పుతో కొట్టుకుని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించినందుకు ప్రాయశ్చిత్తంగానే ఈ రోజు ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన మీడియా ముఖంగా ఆవేదన, ఆక్రోశం వెళ్లగక్కారు.
గత ఆరు నెలలుగా తమ వార్డుల్లో కనీస అభివృద్ధి పనులు జరగడం లేదని, ఎన్నిసార్లు మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్లినా వారిలో కనీస చలనం లేదని ఆయన మండిపడ్డారు. పదే పదే మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని, తమ వార్డు ప్రజలకు సమాధానం చెప్పుకోలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని స్పష్టం చేశారు.
"అధికారం కోసం వాడుకుని.. ఇప్పుడు వదిలేస్తారా?"
జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎంఐఎం పార్టీ రెండు స్థానాలను కైవసం చేసుకుంది. చైర్మన్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు అవసరం కాగా, ఎంఐఎం సభ్యులు కాంగ్రెస్ కు మద్దతు తెలిపి వారిని చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టారు. "మా మద్దతుతో గెలిచిన తర్వాత, ఇప్పుడు మమ్మల్నే పక్కకు పెట్టి మా వార్డుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం?" అని వారు సూటిగా ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ చైర్మన్ ప్రదర్శిస్తున్న రాజకీయ కృతఘ్నతకు నిదర్శనం అని దుయ్యబట్టారు.
కార్యాచరణకు హెచ్చరిక:
"మేము మద్దతు ఇవ్వకపోతే మీరు ఆ కుర్చీలో కూర్చునే వారే కాదు అన్న వాస్తవాన్ని చైర్మన్ గారు గుర్తుంచుకోవాలి. కేవలం పదవి దక్కేవరకే ఒక మాట, దక్కిన తర్వాత మరొక మాట మాట్లాడటం మానుకోవాలి. తక్షణమే మా వార్డుల్లో ఆగిపోయిన అభివృద్ధి పనులను ప్రారంభించాలి. చైర్మన్, కమిషనర్లు తమ మొండి వైఖరిని వీడి పనులు చేపట్టకపోతే, రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన ఇంతకంటే తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని వారు హెచ్చరించారు.

# పాఠశాల పక్కన సెల్‌టవర్ నిర్మించొద్దు

- 16వ వార్డు ప్రజల డిమాండ్
- మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన 16వ వార్డ్ కౌన్సిలర్ బొడ్డు జ్యోత్స్న వేణు, కాలనీవాసులు



**తూప్రాన్, జులై30 (జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డులో అక్షర స్కూల్ ప్రక్కనే కొందరు వ్యక్తులు సెల్ టవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. టవర్ నిర్మిస్తే పిల్లల, పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అనారోగ్యానికి గురవుతారు కాలనీవాసులు ఆందోళన వెలుతున్నారని తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బొడ్డు జ్యోత్స్న వేణు తెలిపారు . వెంటనే నిర్మాణం పనులు నిలిపివేయాలని తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కాలనీవాసులకు మద్దతుగా స్థానిక 16 వార్డు కౌన్సిలర్ బొడు జోష్నా వేణు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. వెంటనే టవర్ నిర్మాణ పనులు నిలిపి వేయకపోతే ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 16 వార్డ్ కౌన్సిలర్ బొడ్డు జోష్న వేణు, నవ్వుతు శ్రీనివాస్, గంప సిద్ధిరాములు గడ్డం శ్రీనివాస్ గట్టు శేఖర్ కే.వేణుగోపాల్ వీరేష్ సిద్దిరాములు అక్షరస్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ తల్లి పార్వతమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళి



**సదాశివపేట, జూలై 30 (జనంసాక్షి):** మండలంలోని వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డమీద సత్యనారాయణ మాతృమూర్తి పార్వతమ్మ మృతదేహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళులర్పించారు. శనివారం వెల్టూరులోని ఆమె స్వగృహానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు చిక్కుల మల్లేశం, శ్రీనివాస్, గొల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# 9వ వార్డును నిర్లక్ష్యం చేయొద్దు.. వెంటనే సమస్యలు పరిష్కరించాలి కౌన్సిలర్ జుబేర్ అహ్మద్



**మెదక్‌టౌన్, జూలై 30, (జనంసాక్షి):** మెదక్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ వార్డులో నెలకొన్న సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎన్నో సంవత్సరాలుగా గుంతలమయంగా ఉన్న రోడ్ల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని తెలిపారు.
వీధి దీపాలు పనిచేయకపోవడం, శానిటేషన్ నిర్వహణలో లోపాలు, ఇంటింటికీ చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే మెదక్ పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా పెరిగి చిన్నారులు కుక్కకాటుకు గురవుతున్నారని, ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధులు తీసుకొచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే అన్ని పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, 9వ వార్డుకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ కోరారు.

# చౌటకూర్ - లక్ష్మీసాగర్ ప్రధాన రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి

- గుంతలమయంగా మారిన రోడ్డు..
- తీవ్ర ఇబ్బందుల్లో ప్రయాణికులు, వాహనదారులు
- పెద్ద ప్రమాదాలు జరగకముందే అధికారులకు ప్రయాణికులు విజ్ఞప్తి





**చౌట్కూర్, జూలై 30 (జనంసాక్షి):** చౌటకుర్ నుండి పోసానిపల్లి, బొమ్మారెడ్డిగూడెం మీదుగా లక్ష్మీసాగర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతింది. రహదారి అంతటా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ద్విచక్రవాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉండటంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో రహదారి పై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు.వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో రహదారి పరిస్థితి రోజురోజుకూ మరింత దిగజారుతోందని, పెద్ద ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతలను మట్టితో పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు శాశ్వతంగా రహదారిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ రహదారిపై ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గుంతలమయంగా మారిన రహదారి...**

రహదారి అంతటా పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు, ద్విచక్రవాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. వర్షపు నీరు గుంతల్లో చేరడంతో గుంతల లోతు తెలియక పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పే పరిస్థితులు నెలకొన్నాయి.

**రాత్రివేళల్లో రాకపోకలు నరకప్రాయం...**

పగటిపూట పరిస్థితి ఇలా ఉంటే, రాత్రి వేళల్లో ఈ రహదారిపై ప్రయాణించడం మరీ ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. కనీస వీధి దీపాలు లేకపోవడం, దానికి తోడు పెద్ద గుంతలు ఉండటంతో చీకటిలో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.

**అధికారులకు స్థానికుల విజ్ఞప్తి...**

ప్రస్తుతం వర్షాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో రోజురోజుకూ రోడ్డు పరిస్థితి మరింత దిగజారుతోంది. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. తక్షణమే గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని చౌటకూర్, పోసానిపల్లి, బొమ్మారెడ్డి గూడెం, లక్ష్మీసాగర్ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పలు అభివృద్ధి పనులపై మున్సిపల్‌లో తీర్మానం



**చేర్యాల, జూలై 29 (జనంసాక్షి):** చేర్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శ్రీకారానికి బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసి ఆమోదం తెలిపింది. సీజనల్ వ్యాధుల పట్ల పట్టణంలో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేయాలని, చేర్యాల అంగడి బజార్ నుండి ఆకునూరు రోడ్డుకు వెళ్లే దారి పూర్తిగా ధ్వంసం కావడంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్, చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్‌పర్సన్ మేడిశెట్టి ఉమా, మున్సిపల్ మేనేజర్ జె. ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొడుకుతో గొడవ.. ఇంటి నుంచి వెళ్లిన వృద్ధుడు అదృశ్యం

- రూ.10 వేలతో బయటకు వెళ్లి తిరిగి రాని సంజీవరెడ్డి

**చౌటకూర్, జూలై 30(జనంసాక్షి):** కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన చౌటకూరు మండలం కోర్పోలు గ్రామంలో జరిగింది. కోర్పోలు గ్రామానికి చెందిన వట్పోళ్ల సంజీవరెడ్డి (65) ఈ నెల 21న తన కుమారుడు జగన్‌రెడ్డితో కుటుంబ విషయాలపై వాగ్వాదం జరిగినట్లు సమాచారం.దీంతో మనస్తాపానికి గురైన ఆయన మరుసటి రోజు ట్రాక్టర్ కేజీవీల కిరాయి చెల్లిస్తానని చెప్పి ఇంట్లో నుంచి రూ.10 వేల నగదు తీసుకుని వెళ్లి తిరిగి రాలేదు.
కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లు,సమీప గ్రామాలు, తెలిసిన ప్రాంతాల్లో గాలించినా ఎలాంటి సమాచారం లభించలేదు.దీంతో గురువారం పుల్కల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై విశ్వజన్ తెలిపారు.
సంజీవరెడ్డి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# 2003 డీఎస్సీ టీచర్లకు ఓపీఎస్, పీఆర్సీ అమలు చేయాలి



**హవేలీ ఘన్పూర్, జులై30 (జనంసాక్షి):** 2026 సెప్టెంబర్ 1లోపు సిపిఎస్ రద్దు, 2003 డీస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు, పిఆర్సి అమలుచేయాలి. పిఆర్‌టియు తెలంగాణ స్టేట్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి హవేలీ ఘన్పూర్ మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డిలు గురువారం రోజు మండల కేంద్రంలో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1వ తేదీ 2026 లోపు రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు సీపీస్ రద్దుచేయాలని అలాగే 2003 డిస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలని, అలాగే పిఆర్‌సి ను అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్లను 2026 సెప్టెంబర్ 1వ తేదీ లోపు ప్రభుత్వం అమలుచేయాలని ఎల్.మల్లారెడ్డి అన్నారు. లేనిపక్షంలో పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకుని, నిర్ణీత గడువులోగా అమలుచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సుభాష్ రెడ్డి, నరేందర్‌లు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రాయికోడు మండల వీరశైవ లింగాయత్ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్



**రాయికోడు, జూలై 30, (జనంసాక్షి):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని రైకోడ్ మండల వీరశైవ లింగాయత్ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, మహమ్మదాపూర్ సర్పంచ్ అశ్విని పాటిల్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతిరోజు కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు,ఎలక్ట్రికల్ బోర్డులు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని తెలిపారు. దగ్గు,జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా దగ్గరలో ఉన్న వైద్యునికి సంప్రదించాలి అని సూచించారు. వృద్ధులు,చిన్నపిల్లలు, గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యమే మన అందరి బాధ్యత అని తెలియచేశారు.

# తాటికుంటలో పౌరహక్కుల దినోత్సవం



**మల్దకల్, జూలై 30 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటారు. ఈ సమావేశానికి సీనియర్ అసిస్టెంట్ కరీం హాజరై మాట్లాడుతూ గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయ ప్రవేశం, కుల వివక్షతవంటి చేస్తే నేరమన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించాలని, అందరూ సమానంగా తారతమ్యం లేకుండా ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి పాటించడం వలన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజ, జిపిఓ మాబు, పంచాయతీ కార్యదర్శి శివన్న, హాస్టల్ వార్డెన్ గౌడ్, గ్రామస్తులు నరసింహులు, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తలకు ఆర్మాన్ పై శిక్షణ



**నారాయణపేట, జూలై 30(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు అర్మాన్ కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. జయచంద్ర మోహన్ అధ్యక్షత వహించగా, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప, పీఓ-ఎంహెచ్‌ఎన్ డాక్టర్ సుధేష్ణ, పీఓ-ఎన్‌సీడీ డాక్టర్ లక్ష్మీకాంత్, రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్లు డాక్టర్ సర్వాణి, డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. జయచంద్ర మోహన్ మాట్లాడుతూ, అర్మాన్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య కార్యకర్తల నైపుణ్యాలు మెరుగుపడి, మాతా-శిశు మరణాలను తగ్గించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్పగారు మాట్లాడుతూ, ఈ శిక్షణ మాతా-శిశు సంరక్షణ సేవల నాణ్యతను మరింత పెంచుతుందని పేర్కొన్నారు.

పీఓ-ఎంహెచ్‌ఎన్ డాక్టర్ సుధేష్ణ గారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల సంరక్షణతో పాటు హై-రిస్క్ గర్భిణులను గుర్తించి తగిన సేవలు అందించే విధానాలపై అవగాహన కల్పి స్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి శిక్షకులు డాక్టర్ సర్వాణి, డాక్టర్ విజయ భాస్కర్ అర్మాన్ కార్యక్రమంలోని వివిధ అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంహెచ్‌ఎన్ కోఆర్డినేటర్ అరవింద్ కుమార్, ఎన్‌సీవీబీడీ సీ కోఆర్డినేటర్ అశోక్ కుమార్, ఎన్‌సీడీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, సబ్ యూనిట్ అధికారి రాజన్న, డీపీఓ భిక్షపతి తదితర అధికా రులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి తంజావూర్ పెయింటింగ్ శిక్షణలు దోహదం

- **చిన్నగనాపూర్‌లో నాబార్డ్ ఆధ్వర్యంలో 20 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం**




**కొల్చారం, జూలై 30 (జనంసాక్షి):** కొల్చారం మండలం చిన్నగనాపూర్ గ్రామంలో నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు 20 రోజులపాటు నిర్వహించిన తంజావూర్ పెయింటింగ్ శిక్షణ కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సరస్వతి మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో అతిథులకు అందించే జ్ఞాపికల తయారీలో తంజావూర్ పెయింటింగ్‌లకు మంచి డిమాండ్ ఉందన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ఇటువంటి నైపుణ్య శిక్షణలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న కళను ఉపాధి మార్గంగా మలుచుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని మహిళలకు సూచించారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణతేజ మాట్లాడుతూ, ప్రతి మహిళలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శిక్షణలో పొందిన నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మహిళలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలు రూపొందించిన తంజావూర్ పెయింటింగ్‌లను అతిథులు పరిశీలించి అభినందించారు. మహిళల కళాత్మక ప్రతిభను కొనియాడుతూ, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేసి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్, మండల సమాఖ్య సిబ్బంది వెంకటేశం, యాదగిరి, విజయ, చోటే మియా, మమత, మండల సమాఖ్య అధ్యక్షుడు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మౌనాన్ని వీడండి.. హింస చక్రాన్ని విచ్ఛిన్నం చేయండి

- **జడ్జి అవినాష్**



**నారాయణపేట, జూలై 30(జనంసాక్షి):** మౌనాన్ని వీడండి, హింస చక్రాన్ని విచ్ఛిన్నం చేయండి గృహ హింస ప్రతిఒక్కరి సమస్య, దానిని ఆపడానికి మనమందరం కలిసి పనిచేద్దాం అని నారాయణ పేట జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ కోరారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ డి.ఎల్.ఎస్.ఏ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలో ఉన్న బృందావన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం, గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం',మహిళలకు సంబం ధించిన ఇతర చట్టాలు పథకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి కే.అవినా ష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ రోజు,జూలై 30వ తేదీని, ఐక్యరాజ్యసమితి మానవ అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవంగా పాటిస్తోందన్నారు. స్వేచ్ఛ, గౌరవాన్ని హరించే నేరమైన మానవ అక్రమ రవాణాను ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ అంటే ఏమిటి?ట్రాఫికింగ్ అంటే మనుషులను కొనడం, అమ్మడం. పిల్లలు మహి ళలు అతిపెద్ద టార్గెట్ అన్నారు. ఉద్యోగాలు, పెళ్లిళ్లు, చదువులంటూ తప్పుడు వాగ్దానాలతో ఉచ్చులో చిక్కుకున్నారనీ తెలిపారు.మానవ అక్రమ రవాణా బాధితుల పట్ల అవగాహన పెంచడం, ట్రాఫికర్లను అరికట్టడం దీని లక్ష్యం. ఉద్యోగం, విద్య పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ట్రాఫికింగ్ ను గుర్తించి, నివారించి బాధితులకు సహాయం చేయాలి అని సూచించారు అలాగే మహిళల భద్రత, గౌరవం అత్యంత ముఖ్యమని అన్నారు. సమాజం బలంగా ఉండాలంటే మహిళలు సురక్షితంగా ఉండాలని పిలుపునిచ్చారు.గృహ హింస కేవలం భర్త లేదా భాగస్వామి చేసేదే కాదు. కుటుంబాలు కూడా ఇందు లో భాగమే.

నా దృష్టిలో, మన చుట్టూ ఉన్న ఎవరైనా తల్లిదండ్రులు,తోబుట్టు వులు లేదా బంధువులు ప్రాథమిక మానవ హక్కుల ను ఉల్లంఘించినా అది గృహ హింసే అవుతుందని అన్నారు.గృహ హింస అంటే కేవలం కొట్టడం మాత్రమే కాదని, మానసిక వేధింపు,ఆర్థిక వేధింపు, లైంగిక వేధింపు కూడా ఇందులోకి వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని పథకాల మీద అవగాహన కలిపించారు.

అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే ప్రతి మహిళలో ఉండవలసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 - చైల్డ్ హెల్ప్‌లైన్ (24ఇ7), 181 - మహిళా హెల్ప్‌లైన్, 15100 - చీూూూ ఉచిత న్యాయ సహాయం, 112 - అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్, సఖిసెంట్రీ సిబ్బడి, చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్స్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి పంటల సాగుకు.. "జీవామృతం, వేపనూనె"తో లాభదాయకం

- **రేజింతల్‌లో రైతులకు సూచనలిచ్చిన ఏఓ**



**న్యాల్‌కల్, జూలై 30, (జనంసాక్షి):** ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగుచేస్తున్న మినుము, పెసర సాగుకు జీవామృతం, వేపనూనె పిచకారితో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ రైతులకు సూచించారు. మంగళవారం వ్యవసాయ విస్తీర్ణాధికారులతో కలిసి మండలంలోని రేజింతల్ గ్రామంలో సాగుచేసిన "ప్రకృతి వ్యవసాయ విధానం", "సమగ్ర యాజమాన్య పంట"(పత్తి, కంది)ల సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా సాగుచేసిన మినుము, పెసర పంటలను పరిశీలించారు. సాగు చేసిన పంటలు ఆశాజనకంగా, ఆరోగ్యంగా ఉన్నాయని.. పురుగుల ఉధృతిని నివారించి, మెరుగైన అధిక దిగుబడిని సాధించడానికి జీవామృతం, వేపనూనెను పిచకారి చేయాలని రైతులకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పాఠశాల గోడ కూలింది



**టేక్మాల్, జూలై 30 (జనంసాక్షి):** టేక్మాల్ మండల పరిధిలోని క్లాస్‌పూర్ గ్రామంలో భారీ వర్షాలకు ప్రభుత్వ పాఠశాల గోడ కూలిపోయింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న భవనం మరింత బలహీనపడటంతో ఈ ఘటన చోటుచేసుకుంది. సంఘటన రాత్రి సమయంలో జరగడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. పాఠశాల భవనం ప్రమాదకర స్థితిలో ఉందని స్థానికులు తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి, కొత్త పాఠశాల భవనాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రాజీవ్ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**బెజ్జంకి, జూలై 30 (జనంసాక్షి):** బెజ్జంకి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుగ్గిళ్ల క్రాస్‌రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రేగులపల్లి గ్రామానికి చెందిన జెల్ల శేఖర్ (35) మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రేగులపల్లికి చెందిన జెల్ల శేఖర్ టాటా ఏస్ గూడ్స్ వాహనం యజమాని, డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గురువారం ఉదయం 6:15 గంటలకు ఇంటి నుంచి కరీంనగర్ కు బయలుదేరారు. అయితే ఉదయం సుమారు 7:35 గంటల సమయంలో గుగ్గిళ్ల క్రాస్‌రోడ్ వద్ద మారుతి డిజైర్ కారు నంబర్ టీఎస్18బి2986లో తీవ్ర గాయాలతో కనిపించారు.స్థానికులు వెంటనే అతడిని సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా,అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు శనిగరం నుంచి మారుతి డిజైర్ కారును డైలీ సెల్ఫ్ డ్రైవ్ అద్దెకు తీసుకుని కరీంనగర్ వైపు వెళ్తుండగా, గుగ్గిళ్ల క్రాస్‌రోడ్ వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం జరిగి ఉండవచ్చని మృతుడి భార్య జెల్ల రేఖ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు,ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం వివరాలను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో లభించే ఆధారాల మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ రాములు తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

- **వెల్దండ సర్పంచ్ - మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**




**వెల్దండ జూలై 30 (జనంసాక్షి):** రైతులు ప్రత్యమ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సూచించారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన ఎల్ నినో ప్రభావం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యమ్నాయ పంట లను సాగు చేసుకోవాలని, తద్వారా పంట మార్పిడి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సులోచన, మండల వ్యవసాయాధికారి శోభ రాణి, ఏఈఓ రాజు గ్రామపంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ కోశాధికారిగా చంద్రశేఖర్

**పాపన్నపేట, జూలై 30 (జనంసాక్షి):** తపస్ మండల కోశాధికారిగా కొడపాక ఉన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న నర్సగోని చంద్రశేఖర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో మండలాధ్యక్షుడు పైతర దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోయిని రాజశేఖర్‌లు ప్రకటించారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసిసిడే



**చేర్యాల, జూలై30 (జనంసాక్షి):** వీరన్నపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్--2లో టీచర్ తేలు అరుణ ఆధ్వర్యంలో ఈసిసిడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజ శివ శంకర్, ఉపసర్పంచ్ కిరణ్ సంబంధిత ఉన్నతాధికారులు, ఆర్ఐ వీఆర్వో శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత వివరించి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనం..

- **టీయూడబ్ల్యూజే మహమ్మదాబాద్ కమిటీ ఏకగ్రీవం**
- **అధ్యక్షుడిగా కొత్త గోపాల్..ప్రధాన కార్యదర్శిగా రవి ఎన్నిక**



**మహమ్మదాబాద్,జూలై 30 (జనంసాక్షి):**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే) మహమ్మదాబాద్ మండల కమిటీ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి.మండల అధ్యక్షుడిగా విజయక్రాంతి పత్రిక రిపోర్టర్ కొత్త గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రభ రిపోర్టర్ రవి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అగ్నిదర రిపోర్టర్ డి.వెంకటేష్,సూర్య రిపోర్టర్ డి.అంజిలయ్య, కార్యవర్గ సభ్యులుగా దిశా రిపోర్టర్ జే.వీరాజీ,జనంసాక్షి రిపోర్టర్ మల్కయ్య,మహేందర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ,జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి పరిరక్షణ, అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు నూతన కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఘనంగా మెహేంది పోటీలు



**మల్దకల్, జూలై 30(జనంసాక్షి):** మండలంలోని పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెలిమి కార్యక్రమంలో భాగంగా గురువారంవిద్యార్థినుల కోసం మెహేంది డిజైన్ పోటీలు ఘనంగా నిర్వహించారు.మండల విద్యాధికారి జి.సురేష్ ప్రారంభించారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం,కళాత్మక నైపుణ్యాలు పరస్పర సహకార భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.న్యాయనిర్ణేతలు డిజైన్ అందం,సృజనాత్మకత, పరిశుభ్రత,సమయపాలన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులను ఎంపిక చేశారు.ఉత్తమ మెహేంది డిజైన్ రూపొందించిన విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులు అందజేసి అభినందించారు. విజేతలను మండల విద్యాధికారి జి.సురేష్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి సత్కరించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉప్పునుంతల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

- **సాధారణ ప్రసవాలు పెంచాలి..**
- **విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై ఆరాతీశారు. రోజువారీగా నమోదవుతున్న బయటి రోగుల (ఓపీ) సంఖ్య, ఇన్‌పేషెంట్ల వివరాలు, ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాలపై వైద్యాధికారిణి డాక్టర్ స్వప్నను అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణులకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం



సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన ఆయన..

ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ బాధ్యతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు.



విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి హెచ్చరించారు.
ఈ తనిఖీలో వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న, డాక్టర్ బిక్కు నాయక్, డాక్టర్ శంకర్, జిల్లా డెమో రాజగోపాలాచారి, డీపీఓ రేణయ్య, నర్సింగ్ ఆఫీసర్లు ఉఫత్, సుశీల, నిర్మల, ఫార్మసీ ఆఫీసర్ కుమారాచారి తదితర వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**మక్తల్, జూలై 30 (జనంసాక్షి):** పాత కక్షలు, ఆర్థిక, వేధింపులు ఒక వివాహిత ప్రాణాన్ని బలిగొన్నాయి. పోలీసుల వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా దొడ్డలోనిపల్లి గ్రామానికి చెందిన చిలుక భవాని, కొండయ్యల పెద్ద కుమార్తె సంఘం బండ స్వరూపలత (46)కు 11 ఏళ్ల క్రితం మంతన్‌గోడ్ గ్రామానికి చెందిన నరేందర్‌తో వివాహమైంది. కాగా, గతంలో కొలిమి కృష్ణయ్య అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయంతో కుటుంబంలో వివాదాలు రాగా, పెద్దలు సర్దిచెప్పి వారిని వేరు చేశారు. అయినప్పటికీ, గత కొన్ని రోజుల నుంచి కృష్ణయ్య తిరిగి స్వరూపలతకు ఫోన్ చేస్తూ వేధించడం మొదలుపెట్టాడు. తన వద్దకు రావాలని లేదంటే డబ్బులు ఇవ్వాలని ఒత్తిడికి గురిచేశాడు. ఈ వేధింపులు తాళలేక తీవ్ర మనస్తాపానికి గురైన స్వరూపలత బుధవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో ఇంట్లోనే తన చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## సర్ ప్రక్రియలో గద్వాల టాప్: తహశీల్దార్ హరికృష్ణ



**గద్వాల, జూలై 30 (జనంసాక్షి):** ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ప్రక్రియలో గద్వాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. గద్వాల తహశీల్దార్ హరికృష్ణ గురువారం మీడియాకు వివరాలు వెల్లడించారు. గద్వాల అర్బన్, రూరల్ మండలాల పరిధిలో మొత్తం 111 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 1,02,817 మంది ఓటర్లు నమోదై ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 78,454 ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని, ఇది మొత్తం ఓటర్లలో 76.3 శాతం అని చెప్పారు. ఉమ్మడి జిల్లాలోనే గద్వాల అత్యధిక శాతంతో ముందంజలో ఉందని పేర్కొన్నారు. బీఎల్‌వోల కృషిని అభినందించిన తహశీల్దార్ ఈ ప్రక్రియ విజయవంతంగా సాగడానికి కృషి చేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు - బీఎల్‌వోల పనితీరును తహశీల్దార్ అభినందించారు. ఇంటింటికీ తిరిగి ఫారాలు సేకరించి, వాటిని త్వరితగతిన డిజిటైజ్ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆగస్టు 3లోగా పూర్తి చేయాలని ఆదేశం మిగిలి ఉన్న ఫారాలను కూడా ఆగస్టు 3వ తేదీలోగా 100 శాతం పూర్తి చేసి, వాటిని బీఎల్‌వోలకు అందజేయాలని తహశీల్దార్ హరికృష్ణ అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఓటరు పేరు విడిచిపెట్టకుండా ప్రతిఒక్కరి నుంచి ఫారం తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు అధికారులకు సహకరించాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో నింపి ఇవ్వాలని తహశీల్దార్ కోరారు.

## ప్రభుత్వ పనుల్లో రాజకీయాలకు తావు లేదు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి బ్యూరో, జూలై 30 (జనంసాక్షి):** ప్రజలే ప్రభుత్వానికి యజమాను లని, ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయాలు, పార్టీలు, వ్యక్తిగత అభిప్రాయాలకు ఎలాంటి స్థానం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
గురువారం వనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పలు ఆదేశాలు జారీ చేశారు.
వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు యూరియా, ఎరువులు, విత్తనాలు, పశువైద్య వ్యాక్సిన్లు, గడ్డి విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొన్నారు.
విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో నాణ్యతను కాపాడాలని ఆదేశించారు. డైనింగ్ హాళ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని, ప్రభుత్వ హాస్టళ్లలో భోజనం, వసతి సదుపాయాలను తరచూ తనిఖీ చేయాలని సూచించారు. కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించే పనులను వేగవంతం చేయాలని, ఎంజే-4 ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మట్టి, ఇసుక సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కొత్త గ్రామపంచాయతీలు, తండాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూడాలని, వనపర్తి జిల్లా ఆసుపత్రిలో రూ.1.50 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్‌తో పాటు 12 రకాల పరీక్షలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. విధులు సమర్థంగా నిర్వహిస్తున్న వైద్యాధికారులను అభినందించారు.
విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి పైపులైన్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేసి ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించాలని ఆదేశించారు.
సమావేశాల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇకపై ప్రతి 45 రోజులకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని, సమావేశ అజెండాను 15 రోజుల ముందుగానే సభ్యులకు అందించాలని అధికారులను ఆదేశించారు.
ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధర్మమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు పనిచేస్తే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, బాధ్యతలను విస్మరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.
ఈ సమావేశంలో ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం లాంటివి

- ఆగస్టు 1 నుంచి 7 తారీఖు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవం
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె కృష్ణ

**నాగర్‌కర్నూల్, జూలై 30 (జనంసాక్షి):** తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం లాంటివి కావున ఆగస్టు 1 నుంచి 7వ తారీఖు వరకు తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.కృష్ణ తెలిపారు. గురువారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ కి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ఓ డాక్టర్ కే.కృష్ణ మాట్లాడుతూ, గర్భవతి ప్రసవించిన వెంటనే బిడ్డకు తల్లిపాలు త్రాగించాలని, తేనె, చక్కెర లాంటివి తాగించరాదని గర్భవతులకు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి ప్రసవానికి ముందే గృహ సందర్శన ద్వారా తెలియజేయాలని పర్యవేక్షకులకు తెలియజేశారు. తల్లిపాల వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. నీళ్ల విరేచనాలు, న్యూమోనియా, అలర్జీ, ఊబకాయం



రాకుండా కాపాడతాయని, తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని, బిడ్డలు భద్రతా భావం పెరుగుతుందని తెలియజేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి భవిష్యత్తులో గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండా నివారించబడతాయి. మధుమేహము, అధిక బరువు బారిన పడకుండా నివారించగలుగుతాయి. గ్రామాలలో పట్టణ వార్డులలో అంగన్వాడి టీచర్లతో కలిసి ఆగస్టు నెలలో వారం రోజులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి విషయం సిబ్బందికి డిఎం హెచ్ఓ సూచించారు. గర్భవతి ప్రసించిన తర్వాత క్షేత్ర సాయి సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్త



లు ఆరువారాల వరకు గృహ సందర్శనతల్లి బిడ్డలలో ఏమైనా ప్రమాదకర లక్షణాలు ఉన్నాయా పరిశీలించి అడిగి తెలుసుకోవాలన్నారు. బిడ్డకు బిడ్డ ఎడమ కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన ఇంజక్షన్ అంతరా, కాపర్ టీ, నోటి మాత్రల ఉపయోగం గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి గర్భవతికి తప్పనిసరిగా రక్త పరీక్ష నిర్వహించి తల సేమియా, సికిల్ సెల్ అనీమియా వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, ఏపీవో కోట్ర నిరంజన్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- కల్వకుర్తి డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి



**ఉర్కొండ, జూలై 30, (జనంసాక్షి);** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి డి.ఎస్.పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉర్కొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సీఐ భీమ కుమార్, ఎస్సై రమాదేవితో కలిసి స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, సీడీ రిపోర్టులు, స్టేషన్ పరిధిలోని నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.
గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, అక్రమ మద్యం, గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉండి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని డీఎస్పీ అన్నారు. మహిళలు, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సై రమాదేవికి సూచించారు.

# సమగ్ర చీడపీడల - పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి శక్రియా నాయక్

**మద్దూరు, జూలై 30 (జనంసాక్షి):**
నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి శక్రియా నాయక్ మండల వ్యవసాయ అధికారి ఎ. ప్రవీణ్ కుమార్ తో కలిసి దొరేపల్లి గ్రామంలో జొన్న మరియు పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల ప్రస్తుత పరిస్థితి, మొక్కల ఎదుగుదల, చీడపీడల ఉనికి, పోషకాహార నిర్వహణ తదితర అంశాలను రైతులతో చర్చించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు పంటల్లో సమగ్ర చీడపీడల యాజమాన్యం, మరియు సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన పురుగుమందులను వినియోగించాలని, చీడపీడల ఉధృతి ఆర్థిక నష్ట స్థాయిని దాటిన తర్వాత మాత్రమే రసాయన మందులను పిచికారీ చేయాలని తెలిపారు. అలాగే ఎరువులను నేల పరీక్షల ఆధారంగా, పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్య మోతాదులో వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి దొరేపల్లి పరిసర ప్రాంతాల్లోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, ధరల వివరాలు



మరియు ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు.
దుకాణదారులు రసాయన ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరకు విక్రయించరాదని స్పష్టంగా ఆదేశించారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లు లేదా ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, నిబంధనలను, ఉల్లంఘించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత దుకాణాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్‌లను తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన వ్యవసాయ దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు సంబంధించి తప్పనిసరిగా బిల్లు/రసీదు తీసుకుని భద్రపరచుకోవాలని సూచించారు. బిల్లు ఉన్నప్పుడే నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు లేదా ఇతర సమస్యలపై శాఖ తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. ప్రవీణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువుల దుకాణాల నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## నీట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ప్రజాసంఘాల. నాయకులు





**అమరచింత, జూలై 30 (జనంసాక్షి):** గురువారం నాడు పట్టణ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు. యస్. రాజు. కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు. యస్ ఈ. శ్యామ్ సుందర్. సీఐటీయూ జిల్లా నాయకులు ఏ. బుచ్చన్న లు. మాట్లాడుతు. ఇటీవల వెలువడిన2026 నీట్ ఫలితాల్లో అమరచింత మున్సిపాలిటీకి చెందిన డి. నుజహాత్ 555. యస్. జగన్ 441. మార్కులు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించడం జరిగింది . నీట్ లో ఉత్తమ ఫలితాలు సాధించడం అమరచింత పట్టణశీ కు గర్వకారణం అని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. భవిష్యత్తులో డాక్టర్లుగా రాణించి పేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా వారు కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. బీడీ కార్మిక పేద కుటుంబాలకు చెందిన కుటుంబాల నుంచి వచ్చిన విద్యా ర్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో రవి కుమార్. విజయ్ ఎస్సీ అరుణ్. డేవిడ్. వినయ్. ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్‌నగర్‌లో సర్వే ప్రత్యేక కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో

- ఇంటింటి సర్వే పురోగతిపై అధికారుల సమీక్ష
- అర్హులంతా సకాలంలో నమోదు చేసుకోవాలని సూచన

**కల్వకుర్తి,జూలై 30,(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవోతో పాటు జిల్లా స్థాయి అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియ, నమోదు వివరాలు, అర్హుల గుర్తింపు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇప్పటివరకు అర్హులైన వారిలో అత్యధిక మంది నమోదు పూర్తయిందని తెలిపారు. ఇంకా ఏవైనా అర్హులైన కుటుంబాలు లేదా వ్యక్తులు నమోదు చేసుకోకుండా మిగిలి ఉంటే వారు ఆలస్యం చేయకుండా సకాలంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి ఒక్క అర్హుడు కూడా మిగలకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆర్డీవో సూచించారు.
ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు, బిఎల్ఏలు, అలివేల, చంద్రశేఖర్, శారద,రెహానా,సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల అవినీతిని సహించేది లేదు: సర్పంచ్ మ్యాకల్ సురేష్

**కృష్ణ, జూలై 30 (జనంసాక్షి):** అధికారుల అవినీతిని సహించేది లేదని కృష్ణ మండలం కున్సీ సర్పంచ్ మ్యాకలీ సురేష్ స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ దారిద్ర్యరేఖను దాటడానికి ప్రయత్నిస్తున్న మహిళా కూలీలను దారిద్ర్యరేఖ దిగవకు మహిళా సంఘాల అధికారులు అవినీతితో నెట్టుతున్నారని అన్నారు. కున్సి గ్రామంలోని చాలా మంది మహిళలు మహిళా సంఘాలలో తక్కువ వడ్డీకే రుణాలు తీసుకుని పెట్టు బడిగా పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మహిళా సంఘ సమా వేశాలు జరగటం లేదనీ, ఇందులో చాలా మంది కూలీ పనులు చేస్తూ తీసు కున్న రుణాన్ని నెల నెల చెల్లించే దాంట్లో అది పూర్తి గా బ్యాంకు అకౌంట్ లోకి వెళ్లకుండా అధికారుల జేబులోకి వెళుతున్నాయని అన్నారు. డబ్బు చెల్లించే మహిళలకు జరిమానాలతో పాటు ఎక్కువ మొత్తంలో రుణాలను తిరిగి చెల్లించా ల్సిన పరిస్థితి నెలకొందనీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వాళ్ళ దారిద్ర్య రేఖను ఎప్పుడూ దాటగ లరు, మహిళలకు మోసం జరుగుతూనే ఉందన్నారు. ఇటువంటి వినాశనాన్ని తను సహించను అంటూ అధికారులపై మండిపడ్డా రు. మోసాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని సర్పంచ్ మ్యాకల్ సురేష్ హెచ్చరించారు.



# వాతావరణశాఖ హెచ్చరికలతో ప్రజలకు అప్రమత్తత అవసరం

- ప్రమాద స్థలి ప్రదేశాల్లో మరింతగా జాగ్రత్తలు పాటించాల్సిందే
- హద్నూర్ ఎస్సై డి.సుజిత్ సూచన



**న్యాల్‌కల్, జూలై 30(జనంసాక్షి):** హైదరాబాద్ వాతావరణ శాఖ, జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల హెచ్చరికల మేరకు మండల ప్రజానీకం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రధానంగా మండలంలోని.. ప్రమాద స్థలి ప్రదేశాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్సై సుజిత్ సూచించారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ వెల్లడించిన ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించారు.

**ప్రమాదస్థలి ప్రదేశాలివే.....**

అతిభారీ వర్షాలు, వరదల ఉధృతి నేపథ్యంలో మండలంలో ప్రధానంగా ఈ పాటికే పలుచోట్ల ప్రమాద సూచికలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. "ప్రమాద స్థలి" లైన.. రేజింతల్ – ఎల్గోయి మామిడిగి వాగు, చాల్కి – చీకుర్తి రోడ్డు.. చాల్కి గ్రామ సమీపానగల సొటవాగు, కాకిజనవాడ కూడలి – చీకుర్తి రోడ్డు.. చీకుర్తి గ్రామ సమీపానగల చాల్కి వాగు, హుస్సేన్ నగర్ – బీదర్ రోడ్డుపై గల భీమ్ రావు లొంక కల్వర్టు, రాఘవపూర్ – మాటూర్ రోడ్డుపై గల చిన్నపాటి ప్రమాద ఘటికలు, మెటల్ కుంట, బసంతపూర్ రోడ్లపై గల లోతట్టు వంతెనలు పెను ప్రమాదకరంగా ఉన్నాయని, అట్టి ప్రమాద ఘంటికల మీదుగా రాకపోకలు సాగించి ప్రయాణికులు, వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించి రాకపోకలు కొనసాగిస్తే ప్రమాదాల బారిన పడే ఆస్కారం అధికంగా ఉందని ఎస్సై హెచ్చరించారు. తెగిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు, తదితర ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కురుస్తున్న వర్షాలతో ముందస్తు చర్యల్లో భాగంగా.. ఈ వాటికే స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ, ప్రజా ప్రతినిధులు, తదితరుల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్సై సూచించారు. ఏ మాత్రం ప్రమాదం పొంచున్న స్థానిక పోలీసులకు, 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వర్ష సమయంలో విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి
- పాత భవనాలు, బలహీనమైన గోడలకు దూరంగా ఉండాలి
- కొల్చారం ఎస్సై మొహమ్మద్ మోహినుద్దిన్



**కొల్చారం, జూలై 30 (జనంసాక్షి):** అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్సై మొహమ్మద్ మోహినుద్దీన్ సూచించారు. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. విద్యుత్ స్తంభాలను తాకరాదని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని, పాత భవనాల్లో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఆనకట్టల దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో పశువులను వాగులు, కాలువలు లేదా ఇతర నీటి ప్రవాహ ప్రాంతాలకు తీసుకెళ్లవద్దని సూచించారు. అలాగే వరద నీటిలోకి దిగకూడదని, నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్సై మొహమ్మద్ మోహినుద్దీన్ విజ్ఞప్తి చేశారు.

# ఆగస్టు 1న చలో మహబూబ్‌నగర్



**మద్దూరు, జూలై 30(జనంసాక్షి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో జనసేన పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ మరియు ప్రజా సమస్యలపై పోరాట దిశను నిర్దేశించేందుకు 'చలో మహబూబ్ నగర్' పిలుపులో భాగంగా, మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మేడ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ (శనివారం) ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ పట్టణంలోని భూత్పూర్ రోడ్, క్రిస్టియన్ పల్లి వద్దగల ఏఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు కొడంగల్ నియోజకవర్గ నాయకులు బోడంపాటి అరుణ్ గౌడ్, డీకే అశోక్ కుమార్ తెలిపారు.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన నాయకత్వం హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పార్టీ కార్యదర్శి రామ్ తల్లూరి, రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్, నాయకులు ఆర్ కె. సాగర్, తనేష్ అల్లాడిలతో పాటు పలువురు ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని వెల్లడించారు. కార్యకర్తే జనసేన బలం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జనసేనను బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్దడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అని వారు పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మేడ రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ 'చలో మహబూబ్‌నగర్' ఆత్మీయ సమావేశానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు, కొడంగల్ నియోజకవర్గం లోని జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ విలువైన సూచనలు, సలహాలు అందించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని బోడంపాటి అరుణ్ గౌడ్, డీకే అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పథకాలపై మహిళ సంఘాలకు అవగాహన



**మక్తల్, జూలై 30 (జనంసాక్షి):** మక్తల్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం ఓయంఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం నరేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి క్రమశిక్షణ ఎంతో అవసరమని అన్నారు. మహిళా సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకోవడం, పొదుపు పాటించడం, రికార్డుల నిర్వహణ, అంతర్గత రుణాల పంపిణీ, సకాలంలో వాయిదాల చెల్లింపు ప్రాముఖ్యతను వివరించారు. మహిళ సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు, పొదుపు, సేవింగ్ రిజిస్టర్డ్, లోన్ లెడ్జర్ సక్రమంగా నిర్వహించాలి. స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజ్ రుణాల సద్వినియోగం, ఉత్పాదక రంగాల వైపు రుణాల మళ్లింపు, సకాలంలో చెల్లించి సిబిల్ స్కోర్ మెరుగుపరుచుకోవడం. గ్రామీణ పేద మహిళలు వ్యవసాయ, వ్యవసాయేతర, సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వ పథకాలు, శిక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లాల్ నాయక్, శ్రీహరి గౌడ్, ఓయంఐఎఫ్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ హాజమ్మ, మండల కో–ఆర్డినేటర్లు శాంతప్ప, నర్సింహా, మాగనూర్, మక్తల్ మండల హెల్త్‌వర్కర్లు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చేర్యాల విద్యుత్ డివిజన్ అధికారి వెంకటి



**చేర్యాల, జులై 30(జనంసాక్షి):** భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. విద్యుత్ లైన్లకు సంబంధించిన మరమ్మతులు ప్రజలు స్వయంగా చేయడానికి ప్రయత్నించవద్దని, ఏదైనా లోపం ఉంటే వెంటనే విద్యుత్‌శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని చేర్యాల విద్యుత్ శాఖ ఏడీ వెంకటి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు సురక్షితంగా పునరుద్ధరణ పనులు చేపడతారని తెలిపారు. వర్షాల కారణంగా వంగిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన లేదా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు, ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించాలని చేర్యాల విద్యుత్ శాఖ ఏడిఈ: ఫోన్: 87124 71335, చేర్యాల మండల్,రూరల్ ఏఈ:87124 71343,చేర్యాల మండల్,టౌన్ ఏఈ:87124 71336, మద్దూర్ మండల ఏఈ:87124 71344, దూల్మిట్ట మండల ఏఈ :87124 71357,కొమురవెల్లి మండల ఏఈ :87124 71356 లకు సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

# పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డా. హరి ప్రసాద్



**పెద్ద శంకరంపేట, జూలై 30(జనంసాక్షి):** గురువారం రోజు జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా.ఘనేశ్వర్, జిల్లా ఉప వైద్య & ఆరోగ్య అధికారి డా.హరిప్రసాద్ సార్, ప్రోగ్రామ్ అధికారి డా.నవ్య మేడం ,మలేరియా అధికారి శ్రీ చందర్ సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకరంపేట ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. ఆస్పత్రిలో అన్ని గదులను చూడడం జరిగినది అన్ని ఆరోగ్య జాతీయ కార్యక్రమాల, సీజనోల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. రిజిస్టర్స్ & రిపోర్ట్స్ పరిశీలించడం జరిగినది వర్షాకాలో వచ్చే వ్యాధులు గురించి అప్రమత్తంగా ఉండాలి అని ఆదేశించారు. తర్వాత KGBV హాస్టల్ ను విసిట్ చేసినారు అక్కడి వంట గదిని స్టార్ రూమ్ ను చెక్ చేసి తగు సూచనలు చెప్పారు .పిదప ప్రైవేట్ హాస్పిటల్‌ను విసిట్ చేసి అన్ని విషయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా. షర్ఫుద్దీన్ PHC మెడికల్ ఆఫీసర్ ,కె. యాదయ్య ఎజూ, వెంకటేష్ పాల్గొన్నారు.

# పెద్దూరులో చోరీ కేసు ఛేదన.. నిందితుడు రిమాండ్‌కు తరలింపు

- స్థానిక ఎస్సై యం.రమేష్




**తెలకపల్లి, జూలై 30(జనంసాక్షి):** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ కేసును చేధించినట్ల స్థానిక ఎస్సై యం రమేష్ గురువారం తెలిపారు. ఈ కేసులో నిందితుడైన పెద్దూరు గ్రామానికి చెందిన ఇరుగజీవి వెంకటేష్ (25)ను అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం జూలై 27న పెద్దూరు గ్రామానికి చెందిన ఇరుగజీవి విష్ణు తన భార్యతో కలిసి తెలకపల్లి సంతకు వెళ్లి తిరిగి ఇంటికి రాగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు బీరువాలో దాచిన రూ.10,000 నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు దర్యాప్తులో భాగంగా మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన వెంకటేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి రూ.10,000 నగదును స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించి జైలుకు తరలించినట్లు ఎస్సై ఎం. రమేష్ తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్ల పటిష్టవేత



**మక్తల్, జూలై 30 (జనంసాక్షి):** మక్తల్ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. బుధవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మక్తల్ పోలీసులు మూడు భారత్ బెంజ్ లారీలను పట్టుకున్నారు. బొందలకుంట గ్రామ శివారులో రెండు లారీలు, మక్తల్ శివారులో ఒక లారీ మాగనూరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడ్డాయి. టిజ 38టి 4446, టిఎస్ 23టి 2294, కెఏ 36బి 4727 నంబర్లు గల వాహనాలను సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు.

ఈ మేరకు ఎస్సై రాజు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

• **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల నడిగడ్డ,జులై 30(జనంసాక్షి);** ప్రస్తుతం ఉపరితల వాతావరణ మార్పుల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులు వరి సాగు విషయంలో జాగ్రత్తలు పాటించాలని,నీటి లభ్యత తక్కువగా ఉండే చోట ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు.బోర్లు, బావులు,ఇతర వనరుల ద్వారా పంట కాలమంతా భరోసా కలిగిన నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేపట్టాలని తెలిపారు.తగినంత నీటి వనరులు లేని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చున్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంట కుంటలను నిర్మించుకోవాలని, ఫలితంగా వర్షాలు మందగించినప్పుడు నీటి కుంటల్లో నిలువ చేసుకున్న నీళ్లను పంటలకు పారించుకోవచ్చున్నారు. జిల్లాలో కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ,వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను అనుసరించి పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మానవ అక్రమ రవాణా తీవ్రమైన ముప్పు: సంక్షేమ అధికారి డి.సునంద

**అయిజ, జులై 31 (జనంసాక్షి):** మానవ అక్రమ రవాణ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా మహిళలు, శిశువులు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అయిజ మండలం జెడ్పీహెచ్‌ఎస్ పులికల్ పాఠశాలలో విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పేదరికం, నిరక్షరాస్యత, తప్పుడు ఉద్యోగాలు, వివాహాలు, విద్య పేరుతో ఇచ్చే తప్పుడు హామీలను ఆసరాగా చేసుకుని మహిళలు, బాలికలు, చిన్నారులను అక్రమ రవాణాకు గురిచేస్తున్నారని తెలిపారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మరాదని, ఉద్యోగం, విద్య లేదా ఇతర అవకాశాల పేరుతో ఎక్కడికైనా వెళ్లే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే పోలీసు శాఖ, మహిళలు మరియు శిశు సంక్షేమ శాఖ లేదా చైల్డ్ హెల్ప్‌లైన్-1098కు సమాచారం అందించాలని కోరారు.

ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, మిషన్ వాత్సల్య, సఖి వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ హెల్ప్‌లైన్--1098, అలాగే మహిళలు మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న రక్షణ, సంరక్షణ, పునరావాస సేవల గురించి విద్యార్థినులకు సమగ్రంగా వివరించారు. సురక్షితమైన జీవనం కోసం స్వీయ రక్షణ, అప్రమత్తత, విద్య యొక్క




ప్రాముఖ్యత, అలాగే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద సంఘటనలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమాజంలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ శ్రీ నరసింహ, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీమతి సరోజ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి అరుణ, చైల్డ్‌లైన్ సూపర్వైజర్ నవీన్ కుమార్, కేస్ వర్కర్ కళావతి, కృష్ణ , ఏఎస్ఐ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష మౌని, సర్పంచు మాణిక్యమ్మ, సెక్రటరీ విష్ణు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## వర్షాలకు అప్రమత్తంగా బిఎల్ఓకు సన్మానం..



**నిజాంపేట, జులై 30 (జనంసాక్షి):** భారీ వర్షాలు నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సూచించారు. నిజాంపేట మండలం నగరం తండా గ్రామాన్ని తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డితో కలిసి సందర్శించారు. 100 శాతం పూర్తి చేసిన బిఎల్ఓ స్వప్నను శాలువా కప్పి సన్మానించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామానికి చెందిన గుగ్లోత్ మంగ్య గుడిసె దెబ్బతినడంతో పరిశీలించి, కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి కార్యదర్శి ఆరిఫ్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతం పల్లి సుశీల, పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

## వర్షాలతో జరభద్రం : ఎస్ఐ




**పాపన్నపేట, జూలై 30 (జనంసాక్షి):** ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు సురక్షితంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గ్రామాల్లో చెరువులు నిండి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని, వన దుర్గా జలాశయం, మంజీర నది వరద ప్రాంతాల్లో స్నానాలు తగదన్నారు. పూరి ఇండ్లలో నివసించే వారు నాసిరకం గోడల వద్ద, చెట్ల కింద ఉండవద్దన్నారు. విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దని, మత్స్యకారులు,రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు అధికారులకు సమాచారం అందించాలన్నారు.

## అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత... కేసు నమోదు

**మాగనూర్, (జనంసాక్షి):** మాగనూరు పోలీసులు గురువారం రోజు సాయంత్రం వడ్వాట్ గ్రామ శివార్లో ఒక టిప్పర్ పట్టివేత నెంబర్ TS 12 UD 6509 వడ్వాట్ నుండి మక్తల్ వైపు పోతుండగా పట్టుకొని చెక్ చేయగా ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున ఈ వెహికల్‌ను సీజ్ చేసి లింగప్ప వర్కురుగా తెలిసినది అతని పై కేసు నమోదు చేసినట్లు మాగనూరు ఎస్సై అశోక్ బాబు తెలిపారు.

## ఉప సర్పంచుల జిల్లా అధ్యక్షుడిగా రామాపురం నాగరాజు ఎన్నిక



**గద్వాల నడిగడ్డ, జూలై 30(జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా ఉప సర్పంచుల అధ్యక్షుడిగా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామ ఉపసర్పంచ్ నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గద్వాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్ అద్యర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఉప సర్పంచ్‌ల జిల్లా అధ్యక్షుడునీ ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్లా కార్తిక్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఉప సర్పంచ్‌లు కలిసి నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని, అందులో భాగంగానే మా వారికి ఎవరికైనా ఎలాంటి సమస్య వచ్చినా తీర్చడానికి కృషి చేస్తానని, వారి అండదండలు నాకు ఉండాలని, మా వారికి ఏ సమస్య వచ్చినా వారి అండదండలతో తీర్చడానికి ప్రయత్నం చేస్తానని, నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాగరాజు అన్నారు.

## గౌరవ మర్యాదగా ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్‌కు సన్మానం

**కల్హేర్, జూలై 30(జనంసాక్షి):** ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్‌గా నియమితులైన నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని కల్హేర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ పదవి నారాయణఖేడ్ నియోజకవర్గానికి దక్కడం గర్వ కారణమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని, సంజీవరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు కోడి గంగారం, రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ మహేష్, మాజీ మండల అధ్యక్షుడు పోచయ్య, జిత్తు రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కంటైనార్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**నర్వ, జూలై 30 (జనంసాక్షి):** నర్వ మండలం జాతీయ స్థాయిలో ఆదర్శ మండలంగా నిలవాలని, ఇక్కడ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా మన అందరం కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు.గురువారం నర్వ మండలం యాస్పరేషన్ బ్లాక్‌లోని యాంకీ గ్రామంలో నూతన కంటైనర్ అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామసర్పంచి కల్యాణి సమక్షంలో ప్రారంభించారు. కేంద్రంలో సరస్వతి మాత చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రంలో ఎంత మంది చిన్నారులు ఉన్నారని అందులో శ్యామ్ మ్యామ్ చిన్నారులు ఎంత మంది ఉన్నారని అంగన్‌వాడీ టీచర్ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్ర ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారి తప్పనిసరిగా విద్యను అభ్యసించాలనీ, ఒక్క విద్యార్థి కూడా చదువు మానేయకుండా చూడడం మనందరి బాధ్యత అని తెలిపారు. చాలా సంవత్సరాలుగా ఈ లాంటి అంగన్వాడీ ప్రారంభించాలని అనుకున్నాం, ఈరోజు ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా, పరిశుభ్రంగా ఉపయోగించుకోవాలన్నారు. ఇది సాధారణ భవనం కాకుండా కంటైనర్ మోడల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రం అని, అందరూ బాధ్యతతో సంరక్షించాలని ఆమె తెలిపారు.

గ్రామంలోని మరో ప్రాంతంలో కూడా అంగన్‌వాడీ కేంద్రం అవసరం ఉంటే, తప్పకుండా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.నర్వ మండలానికి ఏబీపీ కింద ప్రభుత్వం ప్రత్యేకంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని,మండలానికి చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు,సంబంధిత అధికారులు ఈ మండలంలో ఇంకా ఏయే వినూత్న కార్యక్రమాలు చేపట్టవచ్చో,ఇప్పటికే ఉన్న భవనాలను ఎలా మరింత మెరుగుపరచవచ్చో ఆలోచించి ప్రతిపాదనలు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల అవసరాలను యాస్పరేషన్ బ్లాక్ సమన్వయ కర్త



దృష్టికి తీసుకు వస్తే అందుబాటులో ఉన్న నిధుల నుంచి వాటికి ఆమోదం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. నర్వ మండలంలోని సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం నర్వ మండలంలో యాస్పరేషన్ బ్లాక్ కింద అనేక భవనాల నిర్మాణాలకు ఆమోదాలు ఇవ్వడం జరిగిందని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలకు కూడా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు.

ఈ పనులను త్వరగా పూర్తి చేస్తే బిల్లులు కూడా వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ, అధికారులు, సర్పంచ్‌లకు కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులలో పత్తి,వరి వంటి సంప్రదాయ పంటలకు బదులుగా కందులు, పెసర్లు వంటి స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు సూచించారు.దీనివల్ల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు మెరుగైన ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. డీడబ్ల్యుఓ డిపివో,డీఆర్డీవో, తహసిల్దార్, మల్లారెడ్డి. ఎంపిడివో, శ్రీనివాస్‌లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలా సిడిపివో, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### హైకోర్టులో రిట్ పిటిషన్‌తో

# స్పందించిన జిల్లా అధికారులు



**అడ్డాకుల, జులై 30 (జనంసాక్షి):** మహిళా సంఘంలో అవినీతి జరిగిందని గత మూడు నెలల కిందట డిఆర్డిఏ పిడికి జిల్లా కలెక్టర్కు తెలంగాణ సెర్ప్ కు ఎర్రజమ్మని ఆంజనేయులు 5వవార్డు సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి జిల్లా ఉన్నతాధికారులు బలీదుపల్లి గ్రామానికి విచ్చేసి విచారణ చేపట్టడం జరిగింది. బలిదుపల్లి గ్రామ మహిళా సంఘం మహిళలతో అధికారులు విచారణ గ్రామసంగంలో అక్రమాలు జరిగాయని 2,52,000 అవినీతి జరిగిందని తేల్చారు, బలీదుపల్లి గ్రామ బుకిపేర్ శ్రీధర్ తన ఖాతా నుండి గ్రామ సంఘానికి కట్టడం జరిగిందని మహిళా మణులకు తేల్చి చెప్పడం జరిగింది. గ్రామంలో మహిళా సంఘం మీటింగ్లు జరపకుండా తనిష్టాను సారంగా అధ్యక్షురాలతో కార్యదర్శులతో సంతకాలు చేయించుకున్నారని మహిళా మణులు జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగింది,, జిల్లా ఉన్నతాధి కారులు స్టేట్మెంట్ తీసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్కు అందజేస్తామని తెలిపారు

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

- వనమహోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ
- జకినాలపల్లి సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్



**ఊర్కొండ, జూలై 30(జనంసాక్షి);** ప్రకృతి పరిరక్షణ, పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మండలములోని జకినాలపల్లి గ్రామ సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా గురువారం రోజు గ్రామాన్ని పచ్చదనంతో కళకళలాడించే లక్ష్యంతో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించారు. ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేశారు. వర్షాలు పడుతుండడంతో గ్రామంలో పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేందర్,ఉప సర్పంచ్ రాజశేఖర్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి ముస్తఫా, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు,
## మానవ అక్రమ రవాణా రహిత గ్రామమే లక్ష్యం

- ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా
- అప్పాజీపల్లిలో అవగాహన కార్యక్రమం
- గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని)




**కొల్చారం, జూలై 30 (జనంసాక్షి):** గ్రామాన్ని బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అప్పాజీపల్లి గ్రామంలో విజన్ ఏ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, బాలల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**ఆత్మకూర్, జులై 30 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల్లో ఉన్న గుడిసెల్లో నివసించే వారిని పూర్తిస్థాయిలో ధృవీకరించి, అర్హులైన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వ లాగిన్‌లో తమ వద్దకు పంపాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై కూడా ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల జాబితాను పరిశీలించి, వారిని వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ఆర్థిక కారణాలతో వారు ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉంటే వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఒకవేళ మంజూరైన గృహాన్ని నిర్మించేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపకపోతే, సంబంధిత నిబంధనల ప్రకారం వారి మంజూరును రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఆ గృహాన్ని మరో అర్హులైన నిరుపేద కుటుంబానికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

**విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి...**

ఆత్మకూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను (జెడ్పీహెచ్ఎస్ బాయ్స్) సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసి అందజేయాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. అవసరమైన చర్యలు తీసుకొని నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మమేకమై, పాఠశాలలో అందుతున్న భోజనం, వసతులు, బోధన తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు,

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ స్థల పరిశీలన...**

ఆత్మకూర్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, భవన నిర్మాణ నమూనా (మ్యాప్)ను పరిశీలించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలో ఐదో వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న బైని జానకమ్మ అనే లబ్ధిదారురాలు ఇంటిని కలెక్టర్ సందర్శించారు. ఇంటి నిర్మాణం పనుల గురించి లబ్ధిదారులతో ఆరా తీసిన కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాన్ని సందర్శించి పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విఠోబా తాసిల్దార్ జేకే మోహన్, ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, హౌసింగ్ ఏఈ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,


# రుద్రారం ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల సభ

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ
- కలిసి భోజనం చేసిన ప్రజాప్రతినిధులు



**నవాబ్ పెట్, జూలై 30(జనంసాక్షి);** నవాబ్‌పెట్ మండల పరిధిలోని రుద్రారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈరోజు 'బాలల సభ' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్, మరియు వార్డు సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాలను ప్రత్యేకంగా సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి - సమస్యల గుర్తింపు: కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు విద్యార్థులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో తాగునీటి వసతి, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్వహణ, మరియు ఆట స్థలానికి సంబంధించిన పలు సమస్యలను విద్యార్థులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు, వారు వ్యక్తపరిచిన సమస్యలకు సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. పాఠశాలలోని మౌలిక వసతుల కొరతను అధిగమించడానికి గ్రామ పంచాయతీ నిధుల నుండి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని సర్పంచ్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. బాలల హక్కుల పరిరక్షణకు, వారి విద్యాభివృద్ధికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం: అనంతరం, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించేందుకు ప్రజాప్రతినిధులందరూ విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. వంటల నాణ్యతను, రుచిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిత్యం పోషకాలతో కూడిన, శుభ్రమైన భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు తమతో కలిసి భోజనం చేయడంతో విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక బందోబస్తు



భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగి పొర్లే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఉప్పొంగుతున్న వాగులు, వంకలు, బ్రిడ్జిలపై నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించరాదని హెచ్చరించారు. నీటి ప్రవాహం తక్కువగా కనిపించినప్పటికీ దాని లోతు, వేగాన్ని అంచనా వేయడం కష్టమని, ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వర్షాల సమయంలో విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం ఉంటుందని, విద్యుత్ స్తంభాల వద్ద నీరు నిల్వ ఉండి కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఎక్కువని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ప్రమాద అంచున ఉన్న ఆనకట్టలు, వాగులు, బ్రిడ్జిల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, విపత్తు నిర్వహణ తదితర శాఖలతో సమన్వయతో పనిచేసి, ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు అందించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ - 871265 6739 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. జిల్లా ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండి తమ కుటుంబ సభ్యుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి విజ్ఞప్తి చేశారు.శిథిలావస్థలో ఉన్న లేదా పాడైన పాత భవనాల కింద, సమీపంలో నివసించరాదు. అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.

# అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- అధికారులందరూ అందుబాటులో ఉండాలి
- అధికారులకు సెలవులు రద్దు, అత్యవసరమైతేనే సెలవులు పెట్టాలి
- కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో, జూలై 30 (జనంసాక్షి):** అదిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. మండలాలవారిగా అదిక వర్షాలతో జరిగిన పరిస్థితులను స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో , స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... అదిక వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలన్నారు. అధికారులందరూ అందుబాటులో ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.

ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదనీ,అత్యవసర పరిస్థితులలో ప్రజలను రక్షించేందుకు రోప్స్, డ్రోన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ సూచించారు.

చెరువులు, కల్వర్టులు, కుంటలలో నీరు ప్రవాహం రీచ్ అయ్యే అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డులు పెట్టి చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ హాస్టల్స్ అంగన్వాడి సెంటర్స్, రూఫ్ లీకేజీ ఉన్నట్లయితే ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ప్రజలకు నివాసం ఉండకుండా చర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు. దూప్‌సింగ్ తండా వర్షాలు అధికమై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలకుండా ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా సెక్రటరీలు ఎంపీవో లు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ,నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందు వల్ల విద్యుత్ ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా కృషి చేయాలన్నారు.

అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాము కాటు, అంటువ్యాధుల , సీజనల్ వ్యాధుల మందులు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సిఈవో ఎల్లయ్యా, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సర్వసభ్య సమావేశం అంతా రహస్యమా...?

**మెదక్ టౌన్ జూలై 30, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ సమావేశం అంటేనే ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించే వేదిక. అలాంటి కీలక భేటీలో అంత రహస్యం ఏముందనే చర్చ ఇప్పుడు స్థానిక పట్టణ ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**మీడియాకు అనుమతి నిరాకరణ - పెరిగిన అనుమానాలు...**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సర్వసభ్య సమావేశానికి కవరేజ్ కోసం వచ్చిన విలేకరులను లోపలికి అనుమతించకపోవడం కలకలం రేపింది. సాధారణంగా ఏ మున్సిపల్ సమావేశం జరిగానా, దానికి సంబంధించిన ఎజెండా ప్రతిని ముందే మీడియాకు అందించడం ఆనవాయితీగా వస్తోంది. వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజాప్రతినిధులు లేవనెత్తే అంశాలు, కౌన్సిల్ తీసుకునే నిర్ణయాలు మీడియా ద్వారానే ప్రజలకు తెలియాల్సి ఉంటుంది. కానీ, ఉన్నపళంగా ఈ సమావేశానికి మీడియాకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.



**ప్రజాస్వామ్యానికే విరుద్ధం...**

దేశంలో పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాలను కూడా ప్రత్యక్ష ప్రసారాల (లైవ్) ద్వారా ప్రజలు వీక్షించే అవకాశం ఉంటే, మెదక్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఆంక్షలు విధించడం ఏంటని ప్రజా సంఘాలు, పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం మీడియాను అనుమతించడం లేదని అధికారులు చెబుతున్న వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి, బ్యూరో, జూలై 30 (జనంసాక్షి):** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న భారీ వర్షాలు, వరదల పరిస్థితులపై గురువారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు తమ తమ కేంద్ర కార్యాలయాల్లో అందుబాటులో ఉండటంతో పాటు కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల వారీగా నమోదైన వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, చేపట్టిన సహాయక చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు.

అలాగే లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాలకు ప్రజలు, పశువుల కాపరులు, మత్స్యకారులు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేస్తుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు తమ తమ పరిధిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకాలను వేగవంతం చేయాలి

- కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర తనిఖీ బృందం





**మల్దకల్, జూలై 30(జనంసాక్షి):** బాలికలందరికి హెచ్‌పివి టీకాలు తప్పనిసరిగా వేయాలని రాష్ట్ర టీకాల తనిఖీ బృందం సభ్యులు డేవిడ్ దమార,డా,పృథ్వీరాజ్ అన్నారు. 14 సంవత్సరాల బాలికలందరికి హెచ్ పివి టీకాలు వేయడం ద్వార భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండ రక్షించవచ్చని, డిఎంహెచ్వో డా. సంధ్య కిరణ్మైనేతృత్వంలో గురువారం జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ పీహెచ్‌సి, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన హెచ్ పివి టీకాకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర బృందం సందర్శించి పరిశీలించారు. జిల్లాలో 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పివి టీకాకరణను వేగవంతంగ చేపట్టామని, మండలంలో అర్హులైన బాలికలు మొత్తం 602 గాను ఇప్పటివరకు 250 మంది బాలికలకు హెచ్ పి వి టీకాలు వేశారు. మిగిలిన వారందరికి నిర్ణీత గడువులోగ టీకాలు పూర్తి చేసేల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని వ్యాధి నిరోధక టీకాల అధికారి మహమ్మద్ అస్గర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు వైద్యాధికారులు,ఇన్చార్జి డిఇఎమ్ఓ హీరియానాయక్,ఎస్ ఓ తిరుమల్ రెడ్డి,డివిఎల్ ఎం నరేందర్ బాబు, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, విసిసిఎంశ్రీ లక్ష్మీ, సూపర్వైజర్ శ్రీధర్,పిహెచ్ ఎన్ సత్యమ్మ,హెల్త్ అసిస్టెంట్ దేవన్న, ఏఎన్ఎంలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, బ్యూరో జూలై 30 (జనంసాక్షి):** గోపాల్‌పేట మండలం చెన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంబాబు మాతృమూర్తి కీ.శే. బొజ్జమ్మ, వనపర్తి మండలం నాగమ్మ తండాకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ మాతృమూర్తి కీ.శే. ముడావత్ ఘాంసి మృతికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం వారి నివాసాలకు వెళ్లి భౌతికకాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా చెన్నూరులో వాకిటి శ్రీధర్, తిరుపతయ్య, బాలరాజు, శేఖర్ శ్రీనివాస్ రెడ్డి, శేషురెడ్డి, గ్రామ సర్పంచ్ సురేష్ నాయక్, నారాయణరావు, నాగరాజు, మొగులాలు, పురుషోత్తం రెడ్డి, నరేష్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు. నాగమ్మ తండాలో వాకిటి శ్రీధర్, జాత్రు నాయక్, శేఖర్ నాయక్, శంకర్ నాయక్, చిట్యాల రాము, గ్రామ సర్పంచ్ రాజిబాయి, గోవిందు నాయక్, ఉపసర్పంచ్ హనుమంతు నాయక్, సక్రు నాయక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భూ వివాదమే హత్యాయత్నానికి దారి... ఇద్దరు అన్నదమ్ములు అరెస్ట్

**నర్సాపూర్, జూలై 30 (జనంసాక్షి):**

భూ వివాదం నేపథ్యంలో బంధువుపై హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు అన్నదమ్ములను నర్సాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగులపల్లి గ్రామానికి చెందిన కోర్పోల్ శంకరయ్య, కోర్పోల్ గంగాధర్ కుటుంబాల మధ్య సర్వే నంబర్--318లోని వారసత్వ వ్యవసాయ భూమి పంపకాల విషయంలో చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. రోడ్డు పక్కన ఉన్న భూమిని పూర్తిగా తమకే అప్పగించాలని గంగాధర్, అతని తమ్ముడు కోర్పోల్ గోపాల్ కోరగా, శంకరయ్య నిరాకరించడంతో విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ నెల 28వ తేదీ రాత్రి ఇద్దరు నిందితులు ముందస్తు ప్రణాళికతో శంకరయ్య ఇంటికి వెళ్లారు. గంగాధర్ ఇంటి బయట కాపలా ఉండగా, గోపాల్ కత్తితో ఇంట్లోకి ప్రవేశించి శంకరయ్య గొంతు కోయడానికి యత్నించాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వాంగ్మూలాల ఆధారంగా కీలక ఆధారాలు స్వాధీనం చేసుకుని, నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.

## ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలి

• పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి



**కృష్ణ, జులై 30 (జనంసాక్షి):** పీఆర్‌టియుటిఎస్ 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను ప్రభుత్వం అత్యవసరంగా భర్తీ చేయాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే సిపిఎస్ రద్దు,పిఅర్ సి , డీఎ ల మంజూరు మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఅర్‌టియుటిఎస్ 2026 ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం.ఆర్. అజయ్, గౌరవ అధ్యక్షులు యన్. శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు తిరుమల రావు, చంద్రశేఖర్, పి శ్రీనివాస్,అర్జున్,పి రాఘవేంద్ర,రామకృష్ణ, రమేష్, అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,కిశోర్ కుమార్,సంతోషి ఉపాధ్యాయులు,కుర్మన్న, తిమ్మప్ప, శ్రీనివాస్,నాగరాజు,ఆనంద,రాజన్న,షాహీన్,టిరేణుక,రేణుకదేవి,రంగారావు,అర్చన,స్వాతి,గీత, నర్సిములు,ఉషా,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, రామకృష్ణ, నరసింహా, ఉపాధ్యాయులు భారతి,రవికుమార్, అమృత,ఆస్మా,జ్యోతి, కళ్యాణి, రుషిక, సుష్మా, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించదానికి సిబ్బందిని మూడు షిఫ్టుల్లో నియమించామని, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత తహసీల్దార్‌కు వెంటనే పంపించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అవసరం లేనప్పుడు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, చెరువులు, వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లరాదని, అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

## భారీ వర్షాలు కల్హేర్

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రవిగౌడ్



**కల్హేర్, జూలై 30( జనంసాక్షి):** కల్హేర్ మండలంలో నిన్న రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ సూచించారు. భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను అవసరం లేకుండా బయటకు వెళ్లనివ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పాడుబడ్డ లేదా శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులు, వాగులు, కాలువల వద్దకు ఎవరూ వెళ్లరాదని, యువకులు, పిల్లలు అలాంటి ప్రాంతాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే విద్యుత్ స్థంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ఇంట్లోని విద్యుత్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మోటార్ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే సమీప పోలీసులను లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల సమయంలో నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీయవచ్చని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించాలని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ కోరారు.

## శివంపేటలో జలసిరి

## ప్రత్యేక గ్రామసభ భూగర్భ జలాల పెంపుపై అవగాహన



**చౌట్కూర్, జూలై 30 (జనంసాక్షి):** మండల పరిధిలోని శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 'జలసిరి' ప్రత్యేక గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి.సువర్ణ, శివంపేట గ్రామ సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, ఉపసర్పంచ్ సందీప్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తెలంగాణకు గర్వకారణం

• 50,141.11 మెట్రిక్ టన్నుల ఎఫ్ఎఫ్‌బి ప్రాసెసింగ్‌తో మరో మైలురాయి



**నంగునూరు, జూలై 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. రైతులు పండించిన తాజా ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లను అత్యాధునిక యంత్రాలతో 24 గంటల్లోపు ప్రాసెస్ చేసి అధిక నాణ్యత గల క్రూడ్ పామ్ ఆయిల్ , పామ్ కర్నల్ ఆయిల్ ఉత్పత్తి చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందిస్తోంది.2025-26 ఆయిల్ ఇయర్‌లో జూలై 30 వరకు ప్లాంట్ మొత్తం 50,141.11 మెట్రిక్ టన్నుల ఎఫ్ ఎఫ్ బి ను విజయవంతంగా ప్రాసెస్ చేసింది. ఈ ప్రాసెసింగ్ ద్వారా 8,969.66 మెట్రిక్ టన్నుల క్రూడ్ పామ్ ఆయిల్ 5,220.00 మెట్రిక్ టన్నుల పామ్ నట్స్, 856.71 మెట్రిక్ టన్నుల పామ్ కర్నల్ ఆయిల్ ఉత్పత్తి చేయబడింది. ఏప్రిల్ నుండి జూలై వరకు వరుసగా 10 వేల మెట్రిక్ టన్నులకు పైగా ఎఫ్ ఎఫ్ బి ప్రాసెస్ చేయడం ద్వారా ప్లాంట్ తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.ఈ ప్లాంట్ ప్రస్తుతం గంటకు 30 టన్నుల ఎఫ్ ఎఫ్ బి ప్రాసెసింగ్ సామర్థ్యంతో పనిచేస్తోంది. భవిష్యత్తులో దీనిని 120 టి పి హెచ్ వరకు విస్తరించే విధంగా రూపకల్పన చేశారు. ప్లాంట్‌లో 4 మెగావాట్ల క్యాప్టివ్ బయోమాస్ పవర్ ప్లాంట్, 40 టీపీడీ పామ్ కర్నల్ క్రషింగ్ ప్లాంట్, 360 కేఎల్ డి మల్టిపుల్ ఎఫెక్ట్ ఎవాపొరేటర్ , జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థ, 2,000 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం, భవిష్యత్తులో 250 టి పి డి రిఫైనరీ ఏర్పాటుకు ప్రణాళిక వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతు సేవా కేంద్రాల ద్వారా సేవలు అందించడంతో పాటు, రైతులు తీసుకొచ్చే ఎఫ్ఎఫ్‌బిలను 24 గంటల్లోపు ప్రాసెస్ చేయడం ద్వారా నాణ్యతను కాపాడుతూ అధిక ఆయిల్ రికవరీ సాధిస్తున్నారు. దీంతో రైతులకు మెరుగైన ధరలు, వేగవంతమైన సేవలు అందుతున్నాయి. ఆయిల్‌పామ్ సాగు విస్తరణతో గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆదాయం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు ప్లాంట్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అవసరమైన నీటి నిర్వహణ కోసం 10 కోట్ల లీటర్ల సామర్థ్యం గల నీటి నిల్వ చెరువు ఏర్పాటు చేయబడింది. ఎంఈఈ, జెడ్ఎల్‌డి వ్యవస్థల ద్వారా నీటిని శుద్ధిచేసి పునర్వినియోగం చేస్తున్నారు. బయోమాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ద్వారా పర్యావరణహిత పారిశ్రామిక అభివృద్ధికి ఈ ప్లాంట్ ఆదర్శంగా నిలుస్తోంది.

రైతులకు సమీపంలోనే ఆధునిక ప్రాసెసింగ్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో రవాణా వ్యయం తగ్గి, సమయానికి ప్రాసెసింగ్ జరిగి నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తున్నాయి. దీంతో తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ఈ ప్లాంట్ కీలకంగా మారింది. భవిష్యత్తులో ప్లాంట్ సామర్థ్యాన్ని 120 టిపిహెచ్ వరకు విస్తరించడం, 250 టీపిడి రిఫైనరీ ఏర్పాటు చేయడం, మరిన్ని రైతు సేవా కేంద్రాలను ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించి, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపులో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి కొనసాగుతుందని ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది.

## జేఎన్టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో జాతీయ విద్యా విధానం 2020పై అవగాహన సదస్సు



**చౌట్కూర్, జూలై 30 (జనంసాక్షి):** మండల పరిధిలోని జేఎన్టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల, సుల్తాన్‌పూర్‌లో జాతీయ విద్యా విధానం ఎన్ఈపి 2020 ప్రారంభమై ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఈపీ-2020 ప్రాధాన్యత, దాని లక్ష్యాలు, విద్యార్థులకు లభించే అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బహుళశాఖల విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పరిశోధన-ఆవిష్కరణలు, అంతర్జాతీయ స్థాయి పరిజ్ఞానం, డిజిటల్ విద్య వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు మరియు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వక్తలు వివరించారు.

**నైపుణ్యాలు, ఆవిష్కరణలకే ప్రాధాన్యం: ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథరాజు**

జాతీయ విద్యా విధానం-2020 విద్యార్థులను కేవలం డిగ్రీలకే పరిమితం చేయకుండా, నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పరిశోధనా దృక్పథం కలిగిన భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించబడింది అని తెలిపారు. బహుళశాఖల విద్య, అనుభవాత్మక అభ్యాసం పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, డిజిటల్ విద్యకు ఈ విధానం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఎన్ఈపీ ద్వారా లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, సాంకేతిక రంగంలో ముందంజలో నిలవాలని, పరిశోధనలు అంకుర సంస్థల స్థాపన వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఇంజినీర్ల తీర్చిదిద్దడంలో కీలక పాత్ర: డా. ఎం. శైలజ ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ అధికారి**

విద్యార్థుల్లో ఎన్ఈపీ-2020పై అవగాహన పెంపొందించడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన ఇంజినీర్లను తీర్చిదిద్దడంలో ఈ విద్యా విధానం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

• నాసిరకం ట్రాన్స్‌ఫార్మర్ కట్టలు కూలిపోయి ప్రజల ప్రాణాలకు ముప్పు



**మక్తల్, జూలై 30 (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలో విద్యుత్ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నాసిరకం, నిర్లక్ష్యపు పనితీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మక్తల్ పట్టణంలో కాంట్రాక్టర్ నిర్మించిన మూడు ట్రాన్స్‌ఫార్మర్ కట్టల పరిస్థితి ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. బసవేశ్వర కాలనీలో కొత్తగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ కట్ట నెల రెండు నెలలు కూడా కాకముందే పూర్తిగా కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్ నేలకూలింది. దీంతో భారీ శబ్దంతో షార్ట్ సర్క్యూట్ జరిగి కాలనీ మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదృష్టవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నూతన ప్రభుత్వ ఆసుపత్రి సమీపం కొత్తగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ కట్టకు నిర్మించిన కొద్ది రోజుల్లోనే పగుళ్లు వచ్చాయి. మరో ఒకటి, రెండు వానలు పడితే కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలకు ఇది ప్రమాదకరంగా మారింది. వినాయక్ నగర్ - చక్కెర హనుమప్ప గుడి వెనుక కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కట్ట నిర్మించినప్పటికీ నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదు. అంతేకాకుండా కనెక్షన్ ఇవ్వకముందే కట్టకు పగుళ్లు రావడం నాణ్యతా లోపానికి నిదర్శనం. ఇలాంటి స్థితిలో విద్యుత్ సరఫరా ప్రారంభిస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ మూడు నాసిరకం ట్రాన్స్‌ఫార్మర్ కట్టలను వెంటనే తొలగించి, నాణ్యమైన మెటీరియల్‌తో తిరిగి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.